ఈవీఎం గోదాములను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా గోదాములో భద్రపరచిన ఈ.వి.ఎం.ల పరిస్థితిని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి ఆయన పరిశీలించారు. సంబంధిత రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలలో వినియోగించటం కోసం జిల్లాకు వచ్చిన ఈ.వి.ఎం.లకు ఇటీవల ఎఫ్.ఎల్.సి. నిర్వహించి సక్రమంగా ఉన్న వాటిని పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒక క్రమ పద్ధతిలో గోదాములలో భద్రపరిచామన్నారు. ఆయన వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతికుమార్ (వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ), రసూల్ (కాంగ్రెస్), జి.సత్యనారాయణ (బీజేపీ), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

దర్గాలో చేరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులోగల ఖాదర్‌వలి స్వామి దర్గాలో గురువారం వైసిపి సీనియర్ నాయకులు చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. దర్గాలో గంధం మహోత్సవం సందర్భంగా స్వామిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఆయనకు దర్గా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు లతీఫ్ ఖాన్, పివై ఖాన్‌లు చెరెడ్డిని శాలువా కప్పి పూలమాలలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు, మాజీ యమ్.పి.పి మానం వెంకటరెడ్డి, మానం రమణారెడ్డి, చేరెడ్డి జయరాంరెడ్డి, కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు షకూర్, ట్రెజరి ఇటుకల వలి, ఇబ్రహీం, బిస్మిల్లా ఖాన్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ఢిల్లీలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న మాగుంట తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఢిల్లీలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు ఎంపీ మాగుంటతో పాటుగా ఇతర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీల నిరాహార దీక్షలు

10వ రోజుకు చేరిన సమ్మె

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కార్యక్రమం గురువారానికి 10వ రోజుకు చేరింది. బేస్తవారిపేటలో అంగన్వాడీలు నిరాహార దీక్ష చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఇబ్రహీం మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు గత 10 రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించేది లేదని అంగన్వాడీలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు షేక్ అన్వర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, శ్రీదేవి, మూడు మండలాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-మార్కాపురం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురంలోని శ్రీ రెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో గురువారం నాడు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సైన్సు సంబరాలకు చెందిన ప్రశ్నాపత్రాలను సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బాచిమంచి సీతారామశాస్త్రి, వేమన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపురెడ్డి భారతమ్మ, ఆ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు జంకే సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమత నాయకురాలు ఆర్.ఎం. ఝాన్సీ పాల్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఒద్దుల వీరారెడ్డి, బి శ్రీరాములు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, సయ్యద్ రఫీలు ఆవిష్కరించారు. డాక్టర్ బి సీతారామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, పాఠ్యాంశాలను అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. వేమన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపరెడ్డి భారతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. జన విజ్ఞాన వేదిక మండల నాయకులు టంగుటూరి సుధాకర్, కొండే పోగు ప్రదీప్ కుమార్, పట్టణ నాయకులు ఓబినబోయిన రామాంజనేయులు, మండ్లా సాయిబాబు, కే మల్లికార్జున, కే.శశిధర్, నరసయ్య, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లలకు అన్నదానం చేసిన బాలచంద్రుడు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైయస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుము బాలచంద్రుడు గురువారం కనిగిరిలోని ఎస్ కే ఆర్ మానసిక వికలాంగుల కేంద్రంలోని 50 మంది వికలాంగు పిల్లలకు ఒకరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజిరెడ్డి సుబ్బా రెడ్డి ఉపాధ్యాయులు సహచరుడు ప్రభాకర్ పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పేదరికన్ని రూపు వాపకం విద్యుతోనే సాధ్య మన్న మన లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నాడని మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరి హారిక తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దోర్నాలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, పిల్లలకు మెరుగైన విద్యలు అందించేందుకు విద్యార్థులకు డిజిటల్ బోధన నిర్వహించేందుకు ట్యాబులు పంపిణీ చేశారన్నారు. ఎంఈఓ మస్తాన్‌నాయక్, ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- అన్ని దానాల్లో రక్తదానం గొప్పది
- ఎమ్మెల్యే కేపీ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదని, అలాగే ఎంతో విశిష్టమైనదని నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో కేక్ కట్ చేయించి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. వివిధ సందర్భాల్లో రోడ్డు, తదితర ప్రమాదాలు జరిగినప్పుడు క్షత గాత్రులై సకాలంలో రక్తం అందక మృత్యు ఒడిలోకి చేరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఈ రక్త దాన శిబిరాలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. వెనుక బడిన పశ్చిమ ప్రాంతంలో వైద్య సేవలు పేద. ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాయవరం లో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి హయాంలో ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించిందని అన్నారు. ముఖ్యంగా అమ్మఒడి, విద్యా దీవెన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తయారు చేశారని అన్నారు. పలితంగా విద్యా రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన వైసీపీ అభిమానులను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర సెక్రెటరి డాక్టర్ ఎం. షంషిర్ అలీభేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు డాక్టర్ కనక దుర్గ, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీఎల్‌పీ యాదవ్, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషయ్య, పట్టణ స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ అసోసియేషన్ అధ్యక్షులు భీమవరం వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, పట్టణ వైసీపీ నాయకులు డాక్టర్ యస్ కె.మక్బుల్ భాష,గుంటక చెన్నారెడ్డి,పానుగంటి మురళి, బచ్చు జనార్ధన్, మున్సిపల్ కౌన్సిలర్స్ దారివేముల హర్షిత బాబి, దూదేకుల ప్రసాద్, యమ్ సిరాజ్, కొత్త కృష్ణ, వైసిపి పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులు మయూరి కాసిం, మాజీ ఏపిపి ఉమ్మడి రవీంద్ర, బీసీ సంఘము రాష్ట్ర నాయకులు డి. రంగస్వామీ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు. ఈ రక్త దాన శిబిరం డాక్టర్ కె. రాహుల్, పిచ్చిరెడ్డి ల పర్యవేక్షణలో జరిగింది.

13వ రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 28,29 తేదీల్లో జిల్లా రైతుసంఘం 13 వ మహాసభలు త్రిపురాంతకంలో ఆర్యవైశ్య వాసవి సత్రంలో నిర్వహిస్తున్నామని, సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆయన గురువారం పుల్లలచెరువులో పర్యటించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లా డుతూ ఖరీఫ్‌లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. వర్షాలు కురవకపోవడంతో సాగు చేసిన పంటలన్నీ పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని వివరించారు. ప్రభుత్వాలు స్పందించి కరువు నివారణకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరారు. అలాగే రైతుల పంట రుణాలు ప్రయివేట్ అప్పులతో సహా ఒకే సారి మాఫీ చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్ట పరిహారం ఎకరాకు రూ.10 వేలు వరకు ఇవ్వాలన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లపై జిఎస్‌టి రద్దు చేసి, దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలన్నారు. బాణాల రామయ్య, జీవి గురునాధం మాట్లాడుతూ జిల్లాలో వేలాది మంది కౌలు రైతులు కౌలుకు పంటలు సాగు చేసి పెద్ద ఎత్తున నష్టపోయారు. సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జిల్లాలో 20 వేలకు పైబడి కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం కేవలం జిల్లాలో 5 వేల మందికి మాత్రమే సిసిఆర్‌సి కార్డులు జారీ చేసిందన్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ముందస్తుగా కౌలు చెల్లించి రైతులు పంటలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. పంట నష్టపరిహారం భూయజమానులకు వస్తుందని, పంటలు వేసి నష్టపోయిన కౌలు రైతులకు మాత్రం నయా పైసా కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

డీపీటీఓ ఉద్యోగ వ్యతిరేక విధానాలు విడనాడాలి

ఒంగోలు డిపో వద్ద ఎర్ర బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - ఒంగోలు : జిల్లా డీపీటీఓ ఉద్యోగ వ్యతిరేక విధానాలు విడనాడాలని ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. డీపీటీఓ ఉద్యోగ వ్యతిరేక, నిరంకుశ, పక్షపాత, కచ్చే సాధింపు చర్యలకు నిరసనగా ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ఒంగోలు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు డిపో కార్యదర్శి జి మాధవరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కాకుమాను నాగేశ్వంరావు హాజరై మాట్లాడుతూ డీపీటీఓ ప్రకాశం జిల్లాకు వచ్చి రెండు సంవత్సరాల రెండు నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు ఒక అప్పులు కూడా పరిష్కరించలేదని, జిల్లాలోని ఐదు డిపోలలో డ్యూటీలో చార్జీలు వేయించలేదని అన్నారు. పొదిలి డిపోలో ఎస్.టి.ఐ నీ ప్రోత్సహించి వారి ద్వారా యూనియన్ నాయకులు మీద అక్రమ ఫిర్యాదులు చేయించి వేధించే విధానాలను మానుకో వాలన్నారు. పొదిలి డిపోలో మోస్ట్ జూనియర్ అయినా లీడింగ్ హెడ్ ని అక్రమ పద్ధతిలో ఒంగోలుకు బదిలీ చేయుటకు రద్దు పరచి తిరిగి అతనిని పొదిలి డిపోకు బదిలీ చేయించారని, యూనియన్ నాయకులు, ఉద్యోగస్తుల కక్ష సాధింపులు మానుకోవాలని అన్నారు. జిల్లాలోని ఐదు డిపోలలో ఉన్న కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు తెప్పించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు డిపో జోనల్ అధ్యక్షుడు వాకా రమేష్ మాట్లాడుతూ గ్యారేజీ కార్మికులపై అధికారుల కట్ చేసి సాధింపు చర్యలు మానుకోవాలని, బస్సులను అవసరమైతే స్పేస్ తెప్పించాలని జిల్లాలోని ఐదు డిపోలోని బస్సుల న్నిటికీ పూర్తి కండిషన్‌లో ఉంచాలని పొదిలి డిపో మేనేజర్‌కు తాబేతాలుగా వ్యవహరిస్తున్న ఆర్ ఎస్‌డిఐ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జోనల్ సహాయ కార్యదర్శి బెజవాడ రవి మాట్లాడుతూ టెక్నికల్ ఎడిసి ప్రమోషన్లను అర్హులైన వారిచే బిల్లింగ్ కోరి భర్తీ చేయించా లని, అన్ని డిపోలలో ప్రస్తుతం ఉన్న ఓడీలను రద్దుపటి నుంచి మరల నోటీసుబోతు ద్వారా తెలియ పరచి సీనియార్టీ ప్రకారం నియమించా లని డిమాండ్ చేశారు. డీపీటీఓనే బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. జిల్లా ఉపాధ్య క్షులు వాకాడు సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు అన్ని డిపోలలో శనివారం నా నిరసన ధర్నాలు అలాగే ఈనెల 29 జనా అన్ని డిపోలలో సామూహిక వివాహన దీక్షలు భారీ స్థాయిలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

14 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం14 మంది మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్వీ బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కొనకనమిట్ల మండలం పొదిలి మరిపూడి కనిగిరి మార్కాపురం మండలాల నుంచి వచ్చిన మహిళలకు ఈ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేశామన్నారు వారికి ప్రభుత్వం అందిస్తున్న పారితోష్కాన్ని త్వరలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సురేఖ స్టాఫ్ నర్సులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలకలు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : రక్షా వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక పాఠశాలలోని 40 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలను పంపిణీ చేసినట్లు రక్షా వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పోలేపల్లి రంగ జనార్దన్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పోలేపల్లి జనార్దన్ రంగ జనార్దన్ మాట్లాడుతూ తన కుమార్తె రంగ లక్ష్మీ జెర్సీత పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక వైయస్ జడ్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కురిచేడు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జీఎస్ఆర్ సాయి గురువారము పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల స్థాయి గెలుపు పొందిన విజేతలు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సహకారముతో నేటి నుండి స్థానిక వైఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో వి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాలు పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గ్యాస్ పంపిణీ, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డులు, రైతులకు సంబంధించిన డోన్ పరికరం డిస్ప్లే, కేంద్ర డిజిటల్ వ్యాన్ ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. కనిగిరి అసెంబ్లీ బీజేపీ కార్యదర్శి కొండ శెట్టి రమణయ్య పాల్గొన్నారు.

నేడు స్పందనను వినియోగించుకోండి

జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : నేడు మండలంలో జరుగు స్పందన కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మండల ప్రజలను కోరారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగు స్పందనకు జిల్లా అధికారులు హాజరవుతారని సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఒంగోలు వెళ్ళవలసిన పని లేకుండా వెలిగండ్ల నందు స్పందన జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఫ్లోరోసిస్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగరాజు గుంట పాఠశాలలోని విద్యార్థులకు ఫ్లోరోసిస్పై ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ వేమా అనిల్ కుమార్ గురువారం అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ అధిక శాతం ఉన్న నీటిని తాగడం వలన ఫ్లోరోసిస్ వ్యాధి వస్తుందని దంత సమస్యలు ఏర్పడి ఎముకలు బలహీనపడి అంగవైకల్యం ఏర్పడుతుందన్నారు. హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి ఎంఎల్‌హెచ్‌పి కనకదుర్గ ఏఎన్ఎం విజయలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఎరువులను రైతులకు అందించాలి

ఎరువుల దుకాణాల తనిఖీలో ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : నాణ్యమైన ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు అందించాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల ఎరువుల దుకాణాలను గురువారం ఆయన తనిఖీలు నిర్వహించారు. గంగవరంలోని వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి 10 -26- 26, 20- 20- 0-13, డి ఏ పి ఎరువులను తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడానికి శాంపిల్స్‌ను తీసి విశాఖ పట్నంలోని రీజనల్ కోడింగ్ సెంటర్‌కు పంపించారు. ప్రభుత్వం రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలనే లక్ష్యంతో ఎరువులను పంపిణీ చేస్తుందని, వాటిని రైతులకు అందించి ప్రభుత్వలక్ష్యం నెరవేర్చాలని కోరారు. స్టాక్ రిజిస్టర్‌లను నిర్వహించడం, ప్రతిరోజు కొనుగోలు, అమ్మకాల వివరాలను నమోదు చేయడం, రైతులకు ఎరువులకు సంబంధించిన రసీదులు అందించాలి. మండల వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు, దుకాణ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : విద్యార్థుల విద్యాభివృద్ధి బైజుస్ ట్యాబ్స్ ఎంతో ఉపయోగపడతాయని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. గురువారం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ సుభాని ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిద్దలూరు మండలమునకు మొత్తం 743 టాబ్స్ మంజూరు కాగా మొదటి విడతగా 270 ట్యాబ్లు వచ్చాయన్నారు. వీటిని మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంశీధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాతా దీపిక, మండల విద్యాశాఖ అధికారులు కాపడి వెంకటేశ్వర్లు, జింక వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండలం నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగవరంలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అరుణ కుమారి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ టి రాజశేఖర్‌రెడ్డి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులచే తయారు చేయబడిన పలు ప్రాజెక్టులను ప్రదర్శనగా ఉంచారు. మండల విద్యాశాఖ అధికారులు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్‌రావులు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయవచ్చని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టులను గమనించిన విద్యార్థులు తమలోని తెలివితేటలను బయటకు తెచ్చి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా మారడానికి దోహదపడుతుందని వారు అన్నారు. మండలంలోని విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శనగా ఉంచిన ప్రాజెక్టులను ఉత్సాహభరితంగా తిలకించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గంగవరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీ తెలుగులో ఆదివారం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

విశాలాంధ్ర - ఒంగోలు: వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైందనీ ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా టీవీ ప్రేక్షకుల ముందుకి రానుంది అన్నారు. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుందనీ, పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుందనీ, అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందేనని చెప్పారు.

కనిగిరిలో జగనన్న పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ రామన బోయిన ప్రశాంతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, తమ్మినేని సుజాత, వైసిపి నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, షేక్ జానీ, నాగూర్ బి, ఏడుకొండలు ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జననేత జన్మదిన వేడుకలు

దొనకొండలో కేకు కట్ చేస్తున్న ఎంపీపీ ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపీపీ, మాజీ కన్వీనర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ నాయకులంతా కృషి చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు. వైసీపీ నాయకులు కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్, బత్తుల వెంకట సుబ్బయ్య, తమ్మ నేని సుబ్బారెడ్డి, గొంగటి పోలిరెడ్డి, షేక్.గఫార్, గుంటు అజయ్, తాల్లూరి నాగేష్, పి.ఇమ్రాన్‌ఖాన్, ఐలూరి శ్రీనివాస రెడ్డి, ఎగ్గోని క్రిష్టారెడ్డి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం జగనన్న బైజూస్ ట్యాబ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అరుణ కుమారి పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బైజూస్ సంస్థ ద్వారా ట్యాబులను అందించి 8వ తరగతి విద్యార్థులకు నూతన సాంకేతికతతో విద్యాభ్యాసం చేసేటట్లు ఏర్పాట్లు చేశారన్నారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ టి రాజశేఖర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్ రావు, పాఠశాల సహ ఉపాధ్యాయులు నాగిరెడ్డి , ఇతర ఉపాధ్యా యులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతలచెరువు కార్యాలయంలో జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. జగనన్న నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలు ప్రసాదించాలని, 2024లో తిరిగి వైసీపీ ఘనవిజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి అవుతారని కొరారు. మాజీ ఏయంసీ చైర్మన్ సరిత రెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, హనుమంతునిపాడు జెడ్పీటీసి దద్దాల నారాయణయాదవ్, రజక సంఘం అధ్యక్షుడు కొండయ్య, సర్పంచ్‌లు రవీంద్ర రెడ్డి, దమ్ము వెంకటయ్య, ముద్దబాబు, మాజి ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, హనుమా రెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, మురళి యాదవ్, రాములు యాదవ్, మస్తాన్, మండ్ల వెంకటేశ్వర్లు, పలువురు వైయస్సార్ సిపి నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల భిక్షాటన

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్వాడీల సమస్యలపై పదో రోజు వినోతన రీతిలో అధికారుల వద్దకు వెళ్లి గురువారం భిక్షాటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వము పదో రోజు అవుతున్న నేటికీ పరిష్కార మార్గాలు చేయటం లేదని, ఆర్థికంగా భారము లేనివి రెండు జీవోలు ఇచ్చారని జిల్లా సీఐ టుయు నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. అంగనవాడి సెంటర్లలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఆర్థికంగా వెనకబడిన పిల్లల తప్పక వేరేవారు లేరని వారిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి అంగనవాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రాజెక్టు కార్యాలయం నుంచి భిక్షాటనచేసుకుంటూ బస్టాండ్ సెంటరులో మానవహారం చేపట్టడం అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సోము వెంకట శ్రీలక్ష్మి, గొర్రెమోచ్చు సలోమి, నాగేంద్రమ్మ, తాతపూడి ప్రమీల, మాధవి పాల్గొన్నారు.

సైన్స్ అభివృద్ధికి మూలం-ప్రశ్న

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక అరుణోదయ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహింపబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రశ్న అనేది సైన్స్ అభివృద్ధికి మూలమని, సైన్స్ లేనిదే భూమ్మీద మానవుని మనుగడ సాధ్యం కాదని సైన్సును ప్రతి ఒక్కరూ హక్కుగా భావించాలన్నారు.
గత 35 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహిస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల . శ్రీనివాసులు మాట్లాడుతూ సైన్స్ లేనిదే ఆధునిక జీవితం లేదని, విజ్ఞాన శాస్త్రము జ్యోతి వలె వెలుగుతుందని, సమాజంలో పాతుకొని పోయిన అశాస్త్రీయ భావాలను తొలగించినప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యమన్నారు. మండల స్థాయిలో 20 టీములు పాల్గొనగా విజేతల వివరాలను చెకుముకి కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల నుండి జిల్లా పరిషత్ హైస్కూల్ కృష్ణంశెట్టి పల్లె, ప్రైవేటు పాఠశాల నుండి సూర్య విద్యా నికేతన్ ప్రథమ స్థానాన్ని సాధించి జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. జి చంద్రశేఖర్, పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ శివపురం. ఆంజనేయులు, హెడ్మాస్టర్ గురు ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు హై స్కూల్స్ ఉపాధ్యాయులు, రాజు పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా ప్రపంచ వ్యాప్తంగా పోటీపడేలా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం భవనంలోని స్పందన హాలులో విద్యాశాఖ అధికారులు గురువారం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి. పి.చంద్రశేఖరరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీ. కుప్పం ప్రసాద్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో విద్యాబోధనలో కూడా టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకో వడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒకటి నుంచి ఐదవ తరగతి కలిగిన పాఠశాలలకు ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక స్మార్ట్ టీ.వి. మరియు 6 నుండి 10వ తరగతి కలిగిన పాఠశాలల్లో ప్రతి సెక్షన్కు ఒక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ.ఎఫ్.పి.) అందించిందన్నారు. వీటికి అదనంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు కూడా అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 496 పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 21,617 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల్లో టీచర్లు బోధించిన పాఠ్యాంశాలను తిరిగి ఇంటివద్ద నేర్చుకోవడానికి వీలుగా ముఖ్యాంశాలను వీడియోల రూపంలో ఈ ట్యాబ్లలో చక్కగా పొందుపరిచారన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు వస్తే నివృతి చేసుకోవడానికి ఈ ట్యాబ్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే 'స్విఫ్ట్ ఛాట్' అనే అప్లికేషన్ను కూడా డౌన్లోడ్ చేసినట్లు తెలిపారు. పేదలకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈసదుపాయాలను కల్పించినట్లు చెప్పారు. ఎం.ఎల్.సి. మాట్లాడుతూ చరిత్రలో నిలిచి పోయేలా విద్యారంగ అభివృద్ధికి ముఖ్య మంత్రి శ్రీ. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన పరిజా ్ఞనాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించి వారిలో ఆత్మస్థైర్యం నింపుతున్నారని కొనియాడారు. నేడు పథకం క్రింద కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వినియోగిం చుకుని విద్యావంతులుగా, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల చదువులు వారి తల్లిదండ్రులకు ఏమాత్రం భారం కాకుండా ప్రభుత్వమే పుస్తకాలు, యూని ఫారాలు, పౌష్టికాహారం అందించడంతో పాటు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. సాంకేతికంగానూ ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల్లో ఐ.ఎఫ్.పి. మరియు స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేయడంతోపాటు 8వ తరగతి నుంచి పై తరగతులకు ఉపయోగపడేలా ట్యాబ్లు కూడా అందించడం గొప్పవిషయ మన్నారు. విద్యారంగంలో తీసుకువచ్చిన ఈ వినూత్న మార్పులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఒంగోలు నగర మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయిని అధిరోహించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పేదరికం వలన విద్యార్థులు చదువు మధ్యలో ఆపకుండా ఉండడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉండడం గొప్పవిషయ మన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వి.ఎస్. సుబ్బారావు. ఏ.ఎల్.ఎస్. కో-ఆర్డినేటర్ వి.సుబ్బారావు, డిప్యూటీ డి.ఈ.ఓ.లు, ఎం.ఈ.ఓ.లు. ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు విజనరీ, జగన్ రెడ్డి ప్రిజనరీ

- హలో ఏపీ, బై బై వైఎస్సార్సీపీ
- యువగళం విజయవంతం
- టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : యువగళం నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగా జనసందోహం హాజరై కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయిందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పత్రిక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్సార్సీపీలో ఓటమి భయం మొదలైందని అన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదు, ఇది ఒక నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం ఇది అని అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఇది చాలా అవసరం అని అన్నారు. టీడీపీ, జనసేన పొత్తు రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకుంది కాదు అని ఈ పొత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుందని ఈ సందర్భంగా తెలియజేశారు. టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైఎస్ఆర్‌సీపీకి ఓటమి ఖాయమైంది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రజలు కనీసం 160 స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులను ఎన్నుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోరారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైన వైద్యం, మెరుగైన మౌలిక సదుపా యాలు కల్పించే బాధ్యతను టీడీపీ, జనసేన తీసుకుంటాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు చెప్పి నట్లుగా టీడీపీ, జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో తయారుచేస్తారు, పవన్ కళ్యాణ్ మరియు ఇతర టీడీపీ నేతల సమక్షంలో అమరావతి, తిరుపతిలో జరిగే రెండు సమావేశాల్లో ఏదో ఒకదానిలో ప్రకటిస్తారని తెలియజేసారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన తాడేపల్లి ప్యాలెస్ జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డాడు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నాడని అన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో మార్పు అత్యవసరం. ఆ మార్పు తీసుకురావడానికి టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని తెలిపారు.

వైయస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలు మండలంలోని కోవిలంపాడు సచివాలయంలో సర్పంచి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా సచివాలయం ఆవరణంలో కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి న్మదినం వేడుక జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, వైసీపీ నాయకులు ఎలిక బుజ్జి, శౌరి, కె అంకయ్య, రాజారత్నం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2024లో మరోసారి అవకాశం ఇవ్వండి

సంక్షేమ పథకాల పట్టికను అందజేస్తున్న బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాబోవు 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ కోరారు. గురువారం మండలంలోని మరపగుంట్లలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. రాబోవు 2024లో వైఎస్ఆర్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని మీ అమూల్యమైన ఓటుని వైయస్సార్ పార్టీకి వేయాలని కోరారు. గత ప్రభుత్వాలతో వైఎస్ఆర్ ప్రభుత్వానికి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని ప్రజలను గతంలో ఓట్లు వేయించుకొని గద్దె నెక్కిన తర్వాత వారిని విస్మరించే వారిని ఈ ప్రభుత్వం ప్రజలకు చెప్పినదే చేస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాష్ట్ర కటిక కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మీ కుమారి, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు ఏలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, సింగిల్ విండో డైరెక్టర్ అంకిరెడ్డి, శేఖర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవీంద్రారెడ్డి, యువత అధ్యక్షులు నాని, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల అభివృద్ధి పథకాలపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల సృష్టి మరియు విస్తరణకు "ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన పథకం" క్రింద అమలుచేయుచున్న ఉప పథకాలకు కేటాయించిన నిధులు, వాటి పనితీరు పరిశీలన మరియు సాధించిన ఫలితాల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, కెయం. శోభా కరంద్ లాజీ సమాధానమిస్తూ దేశంలో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల సృష్టి మరియు విస్తరణకు కేంద్రం అమలుచేయుచున్న కేంద్ర రంగ "ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన పథకం" క్రింద 14 వ ఆర్థిక కమిషన్ కాలంలో రూ. 6,000 కోట్లు మరియు 15 వ ఆర్థిక కమిషన్ కాలంలో రూ.4,600 కోట్లు ఆర్థిక కేటాయింపులు జరుగగా, 8 ఉప పథకాల క్రింద రూ.6,067.47 కోట్లు అమోదించబడిన తయారీ పరిశ్రమలకు విడుదల చేయబడిందని తెలిపారు. ఉప పథకాలైన-"మెగా ఫుడ్ పార్కుల పథకం" క్రింద రూ 453.84 కోట్లు, కోల్డ్ చిన్ పథకం క్రింద రూ.1,886.17 కోట్లు, ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్ పథకం క్రింద రూ.629.33 కోట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ ప్రిసర్వేషన్ కేపాసిటీస్ పథకం క్రింద రూ.1,987.77 కోట్లు, క్రియేషన్ ఆఫ్ బాక్వార్డ్ అండ్ ఫార్వర్డ్ లింకేజేస్ పథకం క్రింద రూ. 229.02 కోట్లు, ఆపరేషన్ గ్రీన్ పథకం క్రింద రూ.678.2 కోట్లు 7, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ అస్సూరెన్సు పథకం క్రింద రూ.167.90 కోట్లు, హ్యూమన్ రిసోర్స్ అండ్ సంస్థల పథకం క్రింద రూ.35.17 కోట్లు విడుదల జరిగిందని, ఈ పథకాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలు ఆధ్యయనం చేసి అందజేసిన రిపోర్టుల ప్రకారం కేంద్రం చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి తెలిపారు.

తలకొండపాడులో పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని తలకొండ పాడు రైతు భరోసా కేంద్రం పరిధిలో రైతులు రబి 2023 సాగుచేసిన వరి పంట కోత ప్రయోగాన్ని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి ఇన్సూరెన్స్ ఏజెంట్ నాగార్జున పరిశీలించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట కోత ప్రయోగం వలన రైతులు పండించిన పంట దిగుబడిన అంచనా వేసి ఆశించిన విధంగా దిగుబడి రాకపోయినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమాను రైతులకు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. రబి 2023 సీజన్లో సాగుచేసిన పంటలకు రైతు సోదరులందరూ ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

వాడ వాడల సీఎం జన్మదిన వేడకలు

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైసీపీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ భాష, జొన్నలగడ్డ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని నాగులవరం గ్రామంలో జగనన్న 51వ జన్మదిన వేడుకలను వైసీపీ శ్రేణులు నిర్వహించారు. పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం మండలంలోని ఎంపీపీ క్యాంప్ కార్యాలయంలో జగనన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరము, రక్తదాన శిబిరము నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఫౌండేషన్ చైర్మన్ వార వీర్రాజు మండల ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఫౌండేషన్ చైర్మన్ వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న రైతన్నలు సుభిక్షంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రమిస్తున్నారని చెప్పారు. ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల గుండె చప్పుడుగా గెలుస్తారని ఆమె అన్నారు. లీడ్ క్యాంప్ రాష్ట్ర డైరెక్టర్ కంచర్ల సుధాకర్, పొలినేని కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కన్నా రాధా, ఎంపీటీసీ రమ్య, ఎంపీటీసీ పొద పవన్ కుమార్, మద్దిసాని నాగేశ్వరరావు, జెట్టిశ్రీనివాసరావు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం స్థానిక నటరాజ్ సెంటర్లో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ భర్త గుమ పద్మజ యల్లేష్, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, మరియు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, దూదేకుల కార్పొ రేషన్ డైరెక్టర్, ఖాసిం వలి, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, రామకృష్ణారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సీఎం జగన్ పుట్టినరోజు పురస్కరించుకొని జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వైసిపి నాయకులు నాదెళ్ల. వెంగయ్య చౌదరి, చింతల పల్లె సర్పంచ్ సారె. జనార్ధన్ నాయుడు, వైస్ ఎంపీపీ నన్ను,ఎంపీటీసీ తిరుపతిరాజు, ఎంపిటిసి సుభాని, జె.సి.ఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, బండి. తిరుమల నాదం, లక్కమానేని తిరుమలయ్య కీలక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఒంగోలు పట్టణంలోనే వైయస్సార్ సీపీ పార్టీ జిల్లా కార్యాలయం నందు వైయస్సార్ సీపీ లీగల్ సెల్ అడ్వకేట్‌లందరూ కలిసిన సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న హనుమంతునిపాడు మండల ఎంపీపీ అడ్వకేట్ గాయం సావిత్రి పాల్గొని వారందరితో కలసి కేక్ కటింగ్ నిర్వహించుకొని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అడ్వకేట్స్ మరియు తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బేస్తవారిపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జడ్పిటిసి బండ్ల మూడి వెంకట్ రాజు, వైస్ ఎంపీపీ దూదేకుల ఖాజామియా, ఎంపీటీసీ మల్లెల చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్లు దూదేకుల సిద్దయ్య, నరసయ్య, గంజి వీరప్రసాదు, పెరుమారెడ్డి బుసారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : వైసీపీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బెంగుళూరులో వైసీపీ నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని అన్ని హామీలను అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందనిఅన్నారు. వైసీపీ నాయకులు శివారెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, యం. రమణా రెడ్డి, పి డి కృష్ణారెడ్డి, యస్ శివారెడ్డి, జి రాంచంద్రారెడ్డి, జి వెంకట రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : వైసీపీ వ్యవస్థాపకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సింగరాయకొండమండలంలో వైఎస్ఆర్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రవి కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని హామీ ఇచ్చిన ప్రతి పథకాన్ని తప్పకుండా అమలు పరుస్తున్నారని అన్నారు. జడ్పిటిసి ఎంపీటీసీ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజా సంక్షేమ పథకాల రథసారథి మన ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి అని పలువురు వైసీపీ ముఖ్య నాయకులు అన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు గురువారం గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు వేడుకల్లో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. పేదలకు, యాచకులకు వైసీపీ నాయకులు దుప్పట్లు పంపిణీ చేశారు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్టంలో మన జగనన్న ప్రతి పేదింటి ప్రజల పెద్ద కొడుకుగా, అవ్వాతాతల ముద్దుల మనవడిగా, ఆడపడుచులకు అన్నగా, విద్యార్థులకు మేనమామగా, రైతుల పాలిట ఆపద్బాంధవుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాదీపంగా పేరు పొందారన్నారు. దివంగత నేత రాజన్న ఆశయ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న జనహృదయ నేత అని కొనియాడారు. మనమందరం రాబోయే ఎన్నికల్లో జగనన్నకు, ఎమ్మెల్యే అన్నా రాంబాబుకి అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైసీపీ నాయకులు, నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైసీపీ అనుబంధ విభాగాల కార్పొరేషన్ డైరెక్టర్ సభ్యులు,పలు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, టౌన్ కన్వీనర్, ఇంచార్జి, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారదులు, మహిళలు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



విశాలాంధ్ర-కంభం : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కంభం మండలం కందులాపురం సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంచడం జరిగింది. ఎంపీపీ చేగిరెడ్డి.తులసమ్మ, జడ్పీటీసీ కె. జ్యోతి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, హజరత్ గూడెం సర్పంచ్ షేక్.మహబూబ్ పీరా, వైసీపీ నాయకులు నెమలిదిన్నె.చెన్నారెడ్డి, కొత్తపల్లి శ్రీను, సయ్యద్.జాకీర్ హుషేన్, డిష్ మున్న,ఎంపీటీసీలు ఆనంద్ ప్రదీప్, షేక్. బాషు,కార్యకర్తలు, వాలంటీర్స్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందరి అభిమాన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిన్నప్పునాయనపల్లి గ్రామంలో ఎంపీపీ మూడ మంచు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ సర్పంచ్ యనమల పెద్ద సుబ్బయ్య సింగల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బరామయ్య మాజీ సర్పంచ్ చిట్టి బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : వైసీపీ వ్యవస్థాపకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత పెదచెర్లోపల్లి వైఎస్ఆర్ భవనం నందు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఎంపీపీ జఘన్య జడ్పిటిసి లక్ష్మీకాంతం మండల కన్వీనర్ బొర్రారెడ్డి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు అందరూ ఆనందోత్సవాల మధ్య జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. మరి కొందరు నియోజకవర్గ కేంద్రాల్లో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఎంపీపీ గాయం సావిత్రి మరియు గాయం బలరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుకున్నారు. గాయం సావిత్రి మరియు బలరామిరెడ్డి మాట్లాడుతూ జగనన్నకు భగవంతుడు నిండు నూరేళుఆయురారోగ్యాలు ప్రసాదించాలని 2024లో తిరిగి వైసీపీ ఘనవిజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవుతారని ప్రజలందరూ జగనన్నకి అండగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కస్తాల బాలాజీ,సర్పంచ్ కత్తి రాజారావు,మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-కొమరోలు : మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం సీఎం జగన్ పుట్టినరోజు పురస్కరించుకొని కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, కామూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎం జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు కేక్ పంచిపెట్టారు. సీఎం జగన్ అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని ఎంపీపీ అమూల్య అన్నారు. రెడ్డిచెర్ల సర్పంచ్ ఉమాదేవి, ఎడమకల్లు ఎంపీటీసీ కాసా రామలక్ష్మి, రెడ్డిచెర్ల ఎంపిటిసి నిర్మల, బ్రాహ్మణపల్లి సర్పంచ్ రామనారాయణరెడ్డి, ముక్తాపురం సర్పంచ్ రమణారెడ్డి, కొమరోలు వైస్ ఎంపీపీ దూదేకుల నాగమ్మ, ఏలూరు రమణయ్య, గర్రే శేషు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కనిగిరి నియోజకవర్గం రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వై.ఎం ప్రసాద్ రెడ్డి,మరియు హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించుకునే స్వీట్స్ తినిపించుకోవడం జరిగింది. 2024లో తిరిగి వైసిపి ఘనవిజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అవుతారని ప్రజలందరూ జగనన్నకి అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.